# నిరంతర త్రయం

**మల్లాది సూరిబాబు**



నిరంతరత్రయం! యిదేమాట మన స్సులో ఎందుకనోగాని పదేపదే మారు మ్రోగింది.

'నేలను దిగిన విమానం ఆగిపోయింది.

'ప్రొఫెసర్ శివచరణ్' అని మెత్తటి కంఠం తియ్యగా పిలిచింది.

'ఎస్ ప్లీజ్' అని తలఎత్తి ఆవంక చూశాను.

'మిమ్మల్ని అరెస్టు చెస్తున్నాం'

నేను ఏదో చెబుదామనుకున్నాను. కాని నా గుండెకు గురిపెట్టిన రివాల్వరు చూడ గానే. చెప్పడం అనవసరమనిపించింది.

'పారిపోవడానికి ప్రయత్నం చెయ్యటం వృధా'

'ఆ ఆలోచన నాకు యింతవరకూ రాలేదు'

దిగిపోతున్న తోటి ప్రయాణీకులు నా వంక తిరిగి తిరిగి చూస్తున్నారు.

ఒకతను నాకు వినబడేలాగా 'స్మగ్లర్' అని అన్నాడు.

నన్ను బంధించిన వారివంక ఒక్కసారి చూచి 'అయామ్‌రెడీ' అని అన్నాను.

'పద!' అని ఒక కంఠం ఆజ్ఞాపించింది. ఒక రివాల్వర్ నా వెన్నున నాటింది.

విమానం దిగి ఎయిరోడ్రోమ్‌లో ఇంటర్నేషనల్ లాంజి లోకి వచ్చాం!

ఒక ఆఫీసరువచ్చి 'ట్రాన్సిట్‌పాసెంజర్' అని అడిగాడు. నా ప్రక్కనున్న ఆఫీసరు 'డిపోర్టేషన్' అని అన్నాడు.

నేనేం మాట్లాడలేదు. ఆకాశమంత కోపం వస్తోంది. అంతలోనే పెద్ద పెద్ద పెట్టున నవ్వాను.

'ఎందుకా నవ్వు?' అని అడిగారు.

'అతిథుఃకి మీ దేశంలో యిచ్చే మర్యాద యిదన్నమాట?'

'నువ్వు అతిధివి కాదుగా!'

'నా ఎక్సిక్యూటివ్ బ్యాగ్‌తీస్తే అందులో మీ దేశం పంపిన ఆహ్వానపత్రం వుంటుంది: అంతేకాదు మా అంబాసిడర్‌కు ఫోనుచేస్తే ఆయన నన్ను గురించి హామీ యివ్వగలడు'

'ఆయన ఆజ్ఞ మీదటనే నిన్ను అరెస్టు చేస్తున్నాం'

నేను ఒక్కక్షణం ఏం మాట్లాడ లేదు

'డిస్ ఈస్ ఎ క్రేజీ వరల్డ్' అని అన్నాను.

'కీప్ మూవింగ్' అని నా వెంటవున్న వాళ్ళు అన్నారు.

కష్టమ్సు కౌంటరు దగ్గరకు వచ్చాం! లౌడ్‌స్పీకరులో ఎవరిదో కంఠం విని వినిపిస్తోంది. 'ప్రొఫెసర్ శివచరణ్ ఫ్రమ్ ఇండియా ఎ ఫ్రెండ్ ఈజ్ వెయిటింగ్ ఫర్ యూ' నేను ఉలిక్కిపడ్డాను.

నా కోసం వేచియున్న ఈ స్నేహితు డెవరు?

నేను ఈ దేశం వస్తున్నట్టు ఎవరికీ తెలియపరచలేదే!!

పోలీసులకి తెలిసినట్టుగనే వీళ్ళకూ తెలిసివుండవచ్చు. లౌడ్‌స్పీకర్ మళ్ళీ మళ్ళీ హెచ్చరించింది. కష్టమ్సు డిపార్టుమెంటు దాటగానే నా కళ్ళు ఆనందంతో మిల మిలా మెరిసాయి.—

మా దేశపు అంబాసిడర్ అక్కడ నిల బడి వున్నాడు. కాబట్టి నాకోసం వేచి

యున్న స్నేహితుడు ఈయనే అన్నమాట!!

ఆయన్ను చూడగానే నేను నమస్కారం చేసాను. నన్ను ఆయన గుర్తుపట్టలేదు.

నాకు వళ్లమాలిన కోపం వచ్చింది. ఏదో చెబుదామని అనుకొన్నాను.

'టేక్ హిమ్ టు సోలాటి' అని ఆయన అన్నారు.

'సోలాటి'!! చాలా ఖరీదైన హోటలు పేరు. నేనేం మాట్లాడలేదు.

హోటలుకు చేరాం. వాళ్లు నన్ను 605 రూమ్‌లో దిగబెట్టి వెళ్లిపోయారు.

గది బయట ఆరున్నర అడుగులు పొడుగు రెండువందల యాభై పౌనుల బరువుగల వ్యక్తి నిలబడి వున్నాడు.

నేను గది తలుపు తీసుకుని బయట వరండాలోకి వెళ్లబోయాను. 'స్టే ఇన్ యువర్ రూమ్' అని సింహగర్జనలాంటి ఆజ్ఞ వినిపించింది. నేను ఉలిక్కిపడి వెనక్కి తిరిగాను. అతని చేతిలో రివాల్వరు నా గుండెకు గురిపెట్టి వుంది.

ఆ మనిషి వంక ఒక్కసారి పరకాయించి చూశాను. ఇతన్ని ఎక్కడో చూశాను అని మనస్సు పదే పదే చెబుతోంది.

ఎప్పుడా? ఎక్కడా? అని మనస్సుని పదే పదే ప్రశ్నించాను.

రివాల్వరు యింకా చేతిలోనే వుంది. అతని ముఖంలో చిరునవ్వు కనిపించింది.

'మనిలా' అని అన్నాడు.

నేను ఉలిక్కిపడ్డాను.

'నంద్వా!'

లిడో—డెన్ నౌడా. బొమ్మదగ్గర

నా మనస్సు ఒప్పుకోవటానికి యిష్టపడటం లేదు.

'999 విత్ అవుట్ ఫిల్టర్స్'

నో! నో!

మిస్ సోని పకావన్!!

'ఉద్దమ్ సింగ్??'

దటీజ్ రైట్'

ఇద్దరం ఒక్కసారి నవ్వాం!!

'గడ్డం తీసేశావేం?'

మనుష్యులు గుర్తుపట్టనంత కాలమే మన బ్రతుకులు.'

'ఇదంతా ఏమిటి?'

'అనవసరపు ప్రశ్నలు అడగకపోవడమే మంచిది!!

'కెన్ ఐ స్లీప్?'

'ష్యూర్'

పడుకున్నానన్న మాటేగాని కంటికి నిద్దర దూరమైంది మనస్సులో వెయ్యి గొంతుకలతో అడిగిన ప్రశ్న

ఏమిటి యిదంతా.

టెలిఫోను ఎంత సేపటినుంచి మోగుతోందో నాకు తెలియదు.

నేను కలత నిద్దరలోనే 'హల్లో!' అని అన్నాను.

అవతలి కంఠం 'సోన్యా! అని తియ్యగా అన్నది. నేను 'శివచరణ్!' అని అన్నాను.

మళ్లీ ఆ తియ్యటి కంఠం—'రాంసింగ్?' అని అన్నది నేను ఉలిక్కిపడి 'సోన్యా?' అని ఆశ్చర్యంలో అడిగాను.

'చేప ఎగిరింది!' అని ఒక మొగకంఠం అటునుంచి పలికింది.

నేను ఆశ్చర్యపడి-'ఎందుకని?' అని అడిగాను. యీసారి ఆడకంఠం 'పక్షి యీదింది' అని అన్నది. నాకు మంచికోపం వచ్చింది. 'డోన్ట్‌వేస్ట్ మై టైమ్!'

మొగకంఠం 'టెన్ గ్రాండ్' అని అన్నది.

'ఫూల్స్' అని నేను టెలిఫోను పెట్టేశాను.

మళ్లీ టెలిఫోను మ్రోగింది—నేను చిరాగ్గా 'ఆపరేటర్' అని అన్నాను.

'రేపు బౌద్ధనాస్ మందిరం-ప్రొద్దున్న పదిగంటలు.

'వాట్!'

అవతలి ప్రక్కన టెలిఫోను పెట్టేశారు.

మర్నాడు ఉదయం తొమ్మిది గంటలకి కాన్ఫరెన్స్‌కి బయలుదేరాను.

నావెంట ఉద్ధమ్‌సింగ్ కూడా వున్నాడు కారువచ్చింది. కారులో యిద్దరు పరాయి వాళ్ళున్నారు.

నేను సందేహించాను-'ఫ్రెండ్స్'...అని అందులో ఒకతను అన్నాడు. నేను తటపటాయించాను.

'బాడీగార్డ్స్' అని ఉద్దమ్ సింగ్ అన్నాడు.

'నేను మన అంబాసిడర్ని కలుసుకోవాలి'

'సారీ నాట్ పాజిబుల్?'

'వై?'

'హి హాజ్ లెఫ్ట్‌ఫర్ ఇండియా'

'ఏమీ!!'

ఇంతలో ఒక [illegible] పోలీసులు వచ్చారు. అందులో నిన్న నన్ను [illegible] చేసిన ఇనస్పెక్టరు కూడా వున్నాడు ఇంకొక జీపులో కొంతమంది పోలీసు ఆఫీసర్లు వున్నారు.

'ఎందు కిందంతా?'

మీరు ఇండియాకు క్షేమంగా చేరేదాకా యీ ఏర్పాట్లు చెయ్యవలసిందని ఆజ్ఞ.

'ఓ. కె. లెటజ్ గో.'

మాకార్లు ట్రాఫిక్ థర్డ్‌లేన్‌లో వెళ్లడం మొదలపెట్టాయి.

పోలీసులు వెయ్యికళ్లలో మా కారుని కనిపెట్టి చూస్తునేవున్నారు.

ఒకచోట ట్రాఫిక్‌సిగ్నల్ రెడ్‌లైట్ చూపించగానే మాకార్లు ఆగాయి. ఎదుటనుంచి ఒకకారు రివ్వునవచ్చి మమ్మల్ని దాటి వెళ్లిపోయింది,

బ్రహ్మాండమైన వెలుగు... శబ్దం... తరువాత ఏం జరిగిందో నాకు తెలియదు.

అంతా చీకటి!!!

ఈ చీకటి ఎన్ని యుగాలకి తొలిగిందో తెలియదు. కన్ను తెరిచేసరికి అంతా అయోమయంగా వుంది.

ఒక్క విషయం మాత్రం తెలుసు అది హాస్పిటల్ కాదని. కన్నులముందు ఎటు చూసినా చీకటే.

'ఉద్ధమ్‌సింగ్' అని పిలిచాను.

ఒక చల్లటిచెయ్యి నా నుదుటిమీద సోకింది; ఒక మెత్తటి కంఠం 'పడుకోండి.'

కాని నిద్దరే దూరమయింది. ఆకంఠం ఎక్కడో ఎప్పుడో విన్నట్టుగా లీలగా గుర్తు. కాని ఆ వ్యక్తి యిక్కడెందుకుంటుంది?

అనేక వసంతాల క్రితం ఒకనాటి పున్నమినాడు గులాబిరంగు [illegible]వరువచ్చింది.

'లైట్ ప్లీజ్!' అని అన్నాను.

నిశ్శబ్దం చీల్చుకుంటూ ఒక నిట్టూర్పు వచ్చింది. మనస్సు ఎంతో తేలిక అయింది.

ఒక మెత్తటిచెయ్యి నా చేతిని తనచేతిలోకి తీసుకుంది.

'మెహర్' అని పిలిచాను.

'మరిచి పోలేదన్నమాట' అని ఉర్దూలో ఆ కంఠం ప్రశ్నించింది. నా

మనస్సు ఆనందంలో వెర్రివరుగులు తీశింది.

'నిన్ను చూడనీ ఒక్కసారి ప్లీజ్' అని అన్నాను.

లైటు వెలిగింది. నా జీవితంలోకి మళ్ళీ వసంతమొచ్చింది.

'మెహర్! మెహర్' అంటూ చేతులు జాచాను. ఆమే నా కౌగిలిలో యిమిడి పోయింది.

'ఎన్ని యుగాలకి నిన్నుచూశాను'?

'పన్నెండు సంవత్సరాలు' అని ఒక మొగకంఠం బదులు పలికింది. నేను ఉలిక్కిపడి అటు చూశాను. మెహర్ సిగ్గుపడి నాకు దూరమైంది.

ఆనందంతో నా మనస్సు వెల్లువలా పుదికింది. కాని అంతలోనే — నిజం నన్ను తాచుపాములాగా కాటేశింది.

ముఖం ప్రక్కకి తిప్పుకుని పడుకున్నాను.

అతను 'నేను! గుర్తుపట్టలేదా ?' అని అడిగాడు.

'ఆరువేల సంవత్సరాలనుంచి గుర్తుపట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం' అని అన్నాను.

'నేను నీకు స్నేహితుడిని.'

'పన్నెండు సంవత్సరాల క్రితం!

'సింగ్ పో మీదకూడా నీకు కోపమేనా?'

'దయచేసి వెళ్ళిపొండి యిక్కడ నుంచి. ప్లీజ్ గో ఎవే!'

'నా మాట వినవూ' అని మెహర్ అడిగింది.

'నన్ను బాధపెట్టి చంపకండి. వెళ్ళిపొండి దూరంగా వెళ్ళిపొండి' అని బిగ్గరగా అరిచాను

లైటు ఆరిపోయింది.

'ఐయామ్' సారీ అని అతను అన్నాడు

మెహర్ కన్నీరు నాకు వినిపిస్తోంది

హే భగవాన్! అని నా మనస్సు ఆక్రోశించింది.

చీకటిలో ఏదో నీడ నా దగ్గరకు నడిచి వచ్చింది,

స్లీప్ మై ఫ్రెండ్ స్లీప్ వెల్!!' అని అన్నది. కండలోకి సూది కసుక్కున గుచ్చుకుంది.

మళ్ళీ మెలుకువ వచ్చేసరికి ఎన్ని యుగాలు గడిచిందో నాకు తెలియదు

'మెహర్' అని పిలిచాను

ఉద్ధవ్‌సింగ్ ముఖం కనిపించింది

'నువ్వా!' అని అన్నాను

'నేనే' అని అన్నాడు

'అంటే అదంతా కల అన్నమాట'

'కలకాదు నిజమే'

'ఐతే మరి వాళ్ళేరి ?'

'ఇందాకనే వెళ్ళారు. ఇప్పుడే వస్తారు'

'రియల్లీ !'


'ఎస్.'

థాంక్యూ! థాంక్యూ !

మనస్సు ఒక్కసారి పన్నెండు వసంతాలు వెనక్కి పరుగెత్తి పారిపోయింది.

ఢిల్లీ కరోల్ బాగ్‌లో ఆగింది. 1955 సంవత్సరం! దసరా విజయదశమి గడచిన రెండు రోజులకి నేను ఢిల్లీలో అడుగుపెట్టాను.


అది చాలా విచిత్రమైన సంవత్సరం: కొత్తగా ఉద్యోగంలో చేరటం! మొదటిసారిగా ఢిల్లీ రావటం !



గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1 ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తి పేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



రు. 285/— వెలగల ప్రపంచ ప్రఖ్యాత "నేషనల్ డీలక్స్" 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 10 వంతున చెల్లించి పొందండి. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపవచ్చు. వెంటనే వ్రాయండి

IMPEX INDIA (WAP)
P. B. 1045, DELHI—6.

కావలెను

నెలకు రు. 650 జీతము లేక చక్కని కమిషన్ పద్ధతిమీద జపాన్ ఆర్ట్ చీరెలు, టెరిలిన్ సూటింగులు, రెడీమేడ్ ఉడుపులు, నైలాన్ సాక్సు, టైస్ వగైరాలకు ఆర్డరు పొందుటకు సేల్సుమెన్ కావలెను. శాంపిల్సుకు వెంటనే వ్రాయ గోరడమైనది.

ARVIND AGENCIES (5)
Post Box 1408, Delhi-6.



దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శక్తి నష్టము, హస్తప్రయోగము, అవయవము చిన్నదగుట, ఆవసరకాలమందు అసంతృప్తి, ఉబ్బసము, బోదకాళ్లు, చెవుడు, కడుపునొప్పి, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టుద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల,
డా॥ పి. కుమారస్వామి దేవర,
టి. బి. రోడ్, తెనాలి.


# నిరంతరత్రయం

అన్నింటికన్నా ముఖ్యం — మొదటి, చివరిగా జీవితంలో ప్రేమను పొందటం !!!

ఆ రోజు అన్నిరోజుల లాగానే ప్రారంభమైంది. ఉదయం ఎనిమిది గంటలు కొడుతూవుండగా నా గదిలో టెలిఫోను మ్రోగింది.

మా జనరల్ మేనేజరు కంఠం. నేను గుడ్‌మార్నింగ్ చెప్పేలోపలే—

'రేపు సాయంకాలం బయలుదేరి ఢిల్లీ వెళ్ళు. అక్కడ రెండు నెలలపాటు ఎక్సిబిషన్‌లో మనసంస్థ తరఫున పని చెయ్యి. ఇంటిదగ్గర కావలసిన ఏర్పాట్లు నేను చేస్తాను.'

నేను ఏదో చెబుదామనుకున్నాను. అవతలి కంఠం 'గుడ్‌లక్' అని పలికింది అంతటితో ఆగిపోయింది.

ఈ ఢిల్లీ ఎక్సిబిషన్ సంగతి నేను విన్నాను. కాని దాని బాధ్యత నామీద పడుతుందని ఏనాడు నేను అనుకోలేదు. కారణం రెండువేలకు పైగా జనాభా వున్న మా సంస్థలో నేను అందరికన్నా జూనియర్ని.

అతిరథుల్ని మహారథుల్ని వదిలి ఈ అంగుష్ఠ మాత్రుడిని ఈ పనికి ఎందుకు నియమించారా అనేదే ఆనాడు మథన పెట్టిన జటిల సమస్య.

దానికి సమాధానం ఢిల్లీలో దొరికింది.

నేను ఢిల్లీకి చేరిన నాటి ఉదయం చలి మెండుగానే వుంది.

నన్ను కలుసుకోవడానికి స్టేషనుకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు.

ఒకాయన సుదర్శన్‌సింగ్, రెండవ అతను రామ్‌మోహన్. ఇద్దరూ నాకు అపరిచితులు కాని మా అందరిదని ఒకచోటనే.

మీకు ముఖర్జీగారి బరసాతీలో మకాం ఏర్పాటు చేశాం.' అని అన్నారు.

ఆయన ఎవరూ అని అడిగాను. 'ఫారిన్ ఎఫైర్స్' అని సమాధానం వచ్చింది.

అది మూడంతస్తులమేడ. మేడమీద గది మా ముగ్గురికి. నన్ను గదిలో వదిలి పెట్టి వాళ్ళు 'రిలాక్స్' అంటూ వెళ్ళిపోయారు.

రిలాక్సేషన్? దానికోసమనే కిటికీ దగ్గరకు వచ్చి నిలబడ్డాను.

ఎదురుగా మేడమీద ఒక అందాల భరిణ, నిలబడి వుంది.

నేను చిరునవ్వుతో పలకరించాను. కొంచెతనాల కోపంతో నావంక చూచి గిరుక్కున వెనక్కితిరిగి క్రీగంట నన్ను పలుకరించి—

చిన్నది హొయలు చూపుతూ చెంగున లేడిలా ఒక్కంగలో మాయమైంది.

'హలో సాబ్!' అని ఒక కమ్మటి కంఠం పలుకరించింది. వెనక్కి తిరిగి చూశాను. ఒక ఆడపిల్ల నిలబడి వుంది.

ఆ అమ్మాయి అందం అంతా కంఠంలోనే వుంది.

నేను ఆశ్చర్యంగా ఆ వ్యక్తివంక చూశాను.

'నేను ముఖర్జీగారి అమ్మాయిని.' అని యింగ్లీషులో అన్నది. 'మిమ్మల్ని లంచ్‌కి రమ్మంటున్నారు' అని అన్నది.

నేను ఒక్కక్షణం తటపటాయించాను. ఆపిల్ల నా సంకోచం గ్రహించిందో ఏమో.

చిరునవ్వు నవ్వి 'మై ఫాదర్ వాంట్‌మీ టుసేదట్ యుఆర్ యువర్ ఫ్రెండ్స్'

'థాంక్‌యూ అండ్ థాంక్స్ టు యువర్ ఫాదర్'.

'దెన్ కమ్ ఎలాంగ్' అని అన్నది.

ఇంగ్లీషుభాష అంటే నాకు ఎప్పుడూ పక్షపాతమే.

అనేకమంది యింగ్లీషు చాలా బాగా మాట్లాడేవాళ్ళతో నాకు పరిచయం వుంది.

ఆ చిన్నది ఎంత కురూపో ఆ కిన్నరసాని కంఠం అంత మధురాతిమధురం. అందుకనే కాబోలు అటునుంచి చూపు మరల్చుకో లేకపోయాను.

ఈ పని మొరటుగా తోచిందేమో చిన్నదాని ముఖంలో రవ్వంత చిడుముడిపాటు కనిపించింది. మాట్లాడకుండా మేడదిగి క్రిందకు వెళ్ళిపోయింది.

దూరంగా ఎక్కడినుంచో 'రామయ్యా! వస్తావయ్యా మైనే దిల్ తుఝుకోదియా!'

అని పాట వినిపించింది ... ఆ పాట వచ్చినవైక్కే చూశాను ఎదుట యింటి కిటికీ తలుపు మళ్ళీ తెరుచుకుంది.

ఆ చిన్నదాని వాడి చూపులు యిటే కనిపిస్తున్నాయి.

మాట్లాడకుండా మేడ దిగి క్రిందకు

వచ్చేశాను.

ముఖర్జీగారు నా కోసం కనిపెట్టుకుని వున్నారు నన్ను చూడగానే 'వెల్‌కం టు కాపిటల్' అని అన్నారు.

'థాంక్‌యు సర్. ఇట్ ఈజ్ వెరీ కైండ్ ఆఫ్ యు' అని అన్నాను.

ఆ చిన్నది నా ఎదురుగుండా వున్న కుర్చీలో కూర్చుంది.

'యు హేవ్ ఆల్‌రెడీ మెట్ మై డాటర్ మిస్ రేణుక' అంటూ ఆ చిన్నదాన్ని పరిచయం చేశారు.

నేను లేచి నిలబడి 'అయామ్ అవర్డ్ టు మీట్ యు' అని అన్నాను.

'థాంక్‌యు' అని ఆ చిన్నది అన్నది.

ముఖర్జీగారు నావంక చూసి నవ్వుతూ.

'యు షుడ్ హేవ్ బీన్ బోరన్ యిన్ ఫ్రాన్స్' అని అన్నారు.

నేను ఆ పిల్లవంక చూశాను. సిగ్గుతో బాబోలు తల వంచుకుంది.

'మీరు గొప్ప విద్వాంసులని విన్నాను' అని ఆయన నాతో అన్నారు.

'నేను విద్యార్థిని మాత్రమే' అని అన్నాను.

'మీరు యీ వూళ్లో రెండునెలలు వుంటారని విన్నాం!'

'మీ అందరి దయవుంటే అల్లాగే వుందామనివుంది కాని యిది చాలా పెద్ద ఎగ్జిబిషన్, నావల్ల ఏంసాధ్యమో నాకు తెలియటంలేదు.'

'డోన్ట్ యు వర్రీ' అని ఆయన అన్నారు.

బ్రహ్మాండమైన అట్టహాసంతో ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. రోజూ వేలకొలది జనం చూడటానికి వచ్చేవాళ్లు. మధ్యాహ్నం రెండు గంటలనుంచి రాత్రి పది గంటలదాకా జరిగేది. దేశంలోని అన్ని రకాల అన్ని ప్రాంతాలజనం వేలం వెర్రిగా వచ్చేవారు.

అనేక వేలమంది రావటం జరిగింది. అందులో ఏ ఒక్క వ్యక్తి నన్ను పలకరించడంగాని చిరునవ్వు ఒలికించడంగాని ఏనాడు జరగలేదు.—


ప్రశ్నలు వెయ్యడం వాళ్లవంతు, విసుగు లేకుండా సమాధానం చెప్పటం నావంతూ.

ఇల్లా యీ తతంగం, నెలరోజుల పాటు గడిచింది.

ఒకరోజు మిట్ట మధ్యాహ్నమే చల్లటి వెన్నెల వచ్చింది. జనం అట్టేమంది లేరు. నేనూ నా మిత్రులు ఆ రోజు పనికి కావలసిన ఏర్పాట్లు చేసుకుంటున్నాం.

ఒక్కసారి వెయ్యి కోయిలలు కూశాయి. హేమంతంలోనే వసంత మొచ్చినట్లు అనిపించింది.

'చరణ్ సాహేబ్' అని రేణుక కంఠం పిలిచింది. నేను పిలుపు వచ్చిన దిక్కు చూశాను. రేణుక వెనుక సిగ్గుతో దాగిన చిన్నారిని చూశాను.

### వ్యా స ర చ న పో టి

# ప్రశ్నావళి

'అవును' లేక 'కాదు' క్రింద ✓ ఈ గుర్తు పెట్టాలి.

| | అవును | కాదు |
|---|---|---|
| 1. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలవారి భాష, సంస్కృతులు వేరు | ...... | ...... |
| 2. 1—11—1956 ముందు తెలంగాణా ప్రాంతం ఆంధ్రప్రాంతంకన్నా వెనుకబడి ఉండేది. | ...... | ...... |
| 3. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు కలిసి ఆంధ్రప్రదేశ్ ఏర్పడకుండా ఉండటానికి తగిన ప్రయత్నం జరగలేదు. | ...... | ...... |
| 4. ఆంధ్రప్రాంతంలో ఇంగ్లీషుభాషకిఉన్న ప్రాముఖ్యత తెలంగాణాలో ఉర్దూకి ఉండేది. నేటి పరిస్థితులలో ఇది తెలంగాణాప్రాంతానికి చెందిన ఉద్యోగులకి కొంత ఇబ్బంది కలిగిస్తోంది. | ...... | ...... |
| 5. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి జరగలేదు. | ...... | ...... |
| 6. అభివృద్ధి జరిగినా ఎదురుచూసినంతగా జరగలేదు. | ...... | ...... |
| 7. దీని బాధ్యత ప్రభుత్వానిది. | ...... | ...... |
| 8. దీని బాధ్యత ఆంధ్రప్రాంతం నాయకులది. | ...... | ...... |
| 9. దీని బాధ్యత తెలంగాణాప్రాంతం నాయకులది | ...... | ...... |
| 10. దీని బాధ్యత రెండు ప్రాంతాల నాయకులది | ...... | ...... |
| 11. దీని బాధ్యత తెలంగాణాప్రాంతం ప్రజలది. | ...... | ...... |
| 12. దీని బాధ్యత ఆంధ్రప్రాంతం ప్రజలది. | ...... | ...... |
| 13. దీని బాధ్యత రెండు ప్రాంతాల ప్రజలది. | ...... | ...... |
| 14. తెలంగాణాప్రాంతం వారికి ఉద్యోగ, విద్యా సంరక్షణలు అవసరం. | ...... | ...... |
| 15. తెలంగాణా ఉద్యమం శాంతియుతంగా జరిగింది. | ...... | ...... |
| 16. తెలంగాణా ఉద్యమం తీవ్రంగా జరిగింది. | ...... | ...... |
| 17. తెలంగాణా సమస్యకి పరిష్కారం తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఉపరాష్ట్రంగా ఉంచటమే. | ...... | ...... |
| 18. తెలంగాణా సమస్యకి పరిష్కారం వీలయినంత త్వరలో విడి తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పరచటమే. | ...... | ...... |
| 19. తిరిగి రాష్ట్ర పునర్నిర్మాణసంఘం (ఫజల్ అలీ కమిషన్‌వంటిది) ఒకదానిని ఏర్పరచాలి. | ...... | ...... |
| 20. రిఫరెండమ్ లేక ప్రజాభిప్రాయ సేకరణకి ఏర్పాట్లు చెయ్యాలి. | ...... | ...... |

పంపినవారి [illegible] ........................

పూర్తి చిరునామా [illegible] ........................

........................

## నిరంతరత్రయం

ఎవరో చెప్పవలసిన అవసరంలేదు. ఎదురింటి చిన్నది. నేను ప్రాణువులాగ నిలబడ్డాను.

నేను తెప్పరిల్లుకునేలోపలే రేణుక 'చిరునవ్వు వలికింది' సర్దార్ సుదర్శన్ సింగ్ వాళ్ళని చూచి 'వెల్‌కం' అని అన్నాడు.

'థాంక్యూ' అని వాళ్ళిద్దరూ మా 'స్టాల్' లోపలికి వచ్చారు.

రాంమోహన్ వాళ్ళకు అక్కడవున్న సామానులన్నీ చూపించి వాటిని గురించి చెబుతున్నాడు. రేణుక శ్రద్ధగా వింటుంది. వచ్చిన చిన్నదాని ముఖంలో పరధ్యానం కనిపిస్తోంది.

'రండి కాఫీ తాగివద్దాం,' అని సుదర్శన్‌సింగ్ అన్నాడు.

'మీరు వెళ్ళిరండి' అని ఆ చిన్నది అన్నది.

నన్నుకూడా రమ్మన్నారు. కాని అంత స్టాల్ వదిలిపెట్టివెడితే ఇబ్బంది. అందుకని నేను రానన్నాను.

చిన్నదికూడా కాళ్ళు నెప్పులుగావున్నాయి రాలేనని అంది.

రాంమోహన్ నా వంకకు చూసి 'జాగ్రత్త!' అంటూ చిరునవ్వుగా అన్నాడు!

వాళ్ళు ముగ్గురు వెళ్ళిపోయారు. మేము ఇద్దరం మిగిలాం. చిన్నది ఎటో చూస్తూ నిలబడ్డది.

'నేను కూర్చోండి' అని అన్నాను.

'థాంక్యూ!' అన్నది కూర్చోని. ఒక్క క్షణం మౌనంగా ఏదో ఆలోచించి

'ఆ దూరంగా వున్న బోర్డు ఒక్కసారి చదవండి!' అని అన్నది

నేను ఉలిక్కిపడ్డాము. 'ఎందుకని?' అని అడిగాము.

ఏమీలేదు. మీకు కళ్ళజోడు అవసరమేమోనని

'నాకా?'

'మీకే! చాలా అవసరం అని అనుకుంటాను. లేకపోతే నేను మా అమ్మ మీకు ఒకలాగానే కనిపిస్తున్నట్టున్నాం.

నేను ఒక్కసారి గతుక్కుమన్నాము. నాలుగు రోజులు క్రితం జరిగిన సంఘటన

గుర్తుకు వచ్చింది.

ఎదురింటి కిటికి చాటున నిలబడ్డ మనిషిని చూసి నేను 'రామయ్యా వస్తావయ్యా

మైనే దిల్ తుఝుకో దియా!' అని పాడాను. ఆ పాటకు బదులుగా రోజా వచ్చే చిరునవ్వు రాలేదు సరికదా కిటికి తలుపు పగిలిపోయేటంత శబ్దంతో మూసుకు పోయింది.'

'నిజమే నాకు కళ్లజోడు చాలా అవుసరం' అని సమాధానం యిస్తూ 'మీ పేరు అడగవచ్చా' అని ప్రశ్న వేశాను.

'రేపు ప్లాజా దగ్గర అడగవచ్చు' అని సమాధానం వచ్చింది

ఎన్ని గంటలకి?

'మ్యాటనీ ఆటకు.'

'థాంక్యూ!'

రేణుకా వాళ్లు తిరిగి వచ్చేటప్పుడు మా కోసం కాఫీ టిఫిను తీసుకు వచ్చారు. మేం కాఫీ త్రాగుతూ వుండగా రేణుక నా దగ్గరకు వచ్చి మెల్లిగా 'థాంక్సు చెప్పరేం?' అని అల్లరిగా అడిగింది.

'రేపు సాయంకాలం చెబుతాను' అని అన్నాను.

మర్నాడు మధ్యాహ్నం పదకొండు గంటకి నాకు హఠాత్తుగా పెద్ద పెట్టున కడుపులో నెప్పి వచ్చింది.

రాంమోహన్, సుదర్శన్‌సింగ్ నన్ను రెమ్మట తీసుకోమని వాళ్లు యిద్దరు 'సుమాయిష్'కు వెళ్లిపోయారు.

రేణుకు మేడ మీదకు వచ్చింది. 'ఆరోగ్యం ఎల్లా వుంది?' అని ఆదుర్దాగా అడిగింది:

'డాక్టరు దగ్గరకు వెడుతున్నాను.'

'నా స్నేహితురాలి ఆరోగ్యంకూడా చెడిపోయింది.'

'పాపం!'

రెండున్నర కాకుండా ప్లాజా థియేటరు దగ్గరకు చేరాను.

దాదాపు అరగంటసేపు కనిపెట్టుకుని వున్నాను. ఒళ్లంతా కళ్లు చేసుకుని చూశాను. క్షణమొక యుగంగా గడిచింది.

(ముగింపు పైవారం)

# ఆంధ్రపత్రిక చిత్రవారపత్రిక

# తెలంగాణా వ్యాసరచన పోటీ

తెలంగాణా ఉద్యమం గురించి ఎవరికి ఎటువంటి అభిప్రాయం ఉన్నప్పటికీ అది మాత్రం పెద్దపెట్టున జరిగినదని ఇంచుమించు అందరూ అంగీకరిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఉద్యమం తీవ్రత కొంత సడలి పోయింది. కాబట్టి 'తెలంగాణా సమస్య' గురించి పాఠకుల అభిప్రాయాల సేకరణకి వీలు ఉందని మాకు తోచింది.

అభిప్రాయ సేకరణ ఎదురు పేజీలో పడిన ప్రశ్నావళి ద్వారా కొంత వీలవుతుంది. కాని, అభిప్రాయ సేకరణతోబాటు వ్యాసరచన పోటీని ఒకదానిని ఏర్పరచి పాఠకుల సూచనలని కూడా వివరంగా సేకరించ వచ్చునని మాకు అనిపించింది.

అందుచేత 'తెలంగాణా సమస్య పరిష్కారం ఎలా వీలవుతుంది ?' అనే వస్తువు మీద ఒక అరఠావు పేజీ (ఎక్సర్సయిజు పుస్తకం పేజీకి రెండురెట్లు) మించని వ్యాసం సిరాతో రాసి, నింపిన ప్రశ్నావళితో బాటు పంపి అభిప్రాయ సేకరణలని, వ్యాసరచన పోటీని జయప్రదం చెయ్యవలసినదిగా ఆంధ్రపత్రిక చిత్రవారపత్రిక తెలంగాణా చదువరులని కోరుతున్నాము

మాకు ఉత్తమం అని తోచిన మొదటి మూడు వ్యాసాలకి ఈ విధంగా బహుమతులు ఇస్తాము.

మొదటి బహుమతి రు. 150
రెండవ బహుమతి రు. 125
మూడవ బహుమతి రు. 100

పోటీలో గెలిచిన వ్యాసాలు, అభిప్రాయ సేకరణ వివరాలు వీలయినంత త్వరలో ఆంధ్రపత్రిక చిత్రవారపత్రికలో ప్రచురిస్తాము.

## నిబంధనలు

1. ఈ పోటీ తెలంగాణా ప్రాంతానికి మాత్రమే పరిమితమవుతుంది.
2. ప్రశ్నావళి, వ్యాసం జతపరిచి పంపాలి. ప్రశ్నావళికింద పంపేవారి పేరు, చిరునామా స్పష్టంగా రాసి ఉండాలి. ప్రశ్నావళి జతపరచబడని వ్యాసాలు పరిశీలింపబడవు
3. ప్రశ్నావళి వ్యాసం ఉంచిన కవరుమీద తెలంగాణా వ్యాస రచన పోటీ అని స్పష్టంగా రాయాలి.
4. వ్యాసం రాతప్రతి మీద కూడా తెలంగాణా వ్యాసరచన పోటీకి అని స్పష్టంగా రాయాలి.
5. వ్యాసం రాతప్రతిమీద రచయిత(త్రి) పూర్తి పేరు, చిరునామా రాసి ఉండాలి.
6. ఒక ప్రశ్నావళి కాగితంతో ఒక వ్యాసం మాత్రమే పంపవచ్చు
7. రచనలు స్వంతమయినవనీ, దేనికీ అనుకరణ, అనువాదం కాదనీ, పోటీలో పాల్గొనే వారందరూ హామీ ఇవ్వాలి
8. రాతప్రతులు ఎట్టి పరిస్థితులలోనూ త్రిప్పిపంపబడవు
9. పోటీ తుది నిర్ణయం ఆంధ్ర సచిత్రవారపత్రిక సంపాదకుడిదే ఈ విషయమయి ఎట్టి సందర్భంలోనూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు
10. గడువు తేదీ : వ్యాసాలు. ప్రశ్నావళిఉన్న కవర్లు 15—11—1969 నాడు గాని, అంతకిముందుగాని మా కార్యాలయం చేరాలి.
11. ప్రశ్నావళి, వ్యాసం పంపేకవర్లు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబు చెట్టిస్ట్రీటు, మదరాసు—1 కి పంపాలి. వ్యక్తుల పేర్లు రాయరాదు.

# నిరంతర త్రయం

మల్లాది సూరిబాబు



(గత సంచిక తరువాయి)

లోపల మ్యాటినీ ప్రారంభం అయింది. నేను నిరాశతో వెనుదిరుగుదామని అనుకుంటున్న క్షణంలో.

ఒక తియ్యటి కంఠం 'దిల్‌కిస్‌కో దియా' అని అడిగింది.

'ఏక్ బేవఫాకో' అని సమాధానంయిస్తూ వెనక్కి తిరిగాను. పూర్తిగా తురక సాంప్రదాయంలో పైనుంచి క్రిందదాకా బురఖాతో ఆ మనిషి నిలబడివుంది.

ఆ మనిషే నవడానికి తార్కాణం ఆ కంఠమే!

'బేవఫా క్యాసీ!'

'మేరే దిల్‌తో లేలియా మగర్ అప్‌కాతో నహీదియా;' సెంటిటి గళాల ఆ నవ్వులో వినిపించింది.

'అప్ పరదా' క్యూం? ...' అని అడిగాను.

'కి ... లోగ్ హ... ... సహచానే!'

నేను ఏదో ... అనుకునేలోపలే.

'కారు సిద్ధంగా వుంది' అని కోయిల పలికింది.

ఆ కారుని చూడగానే నేను ఒక్క క్షణం హైరాన పడ్డమాట నిజం!

అది పెద్ద పెద్ద ఎంబాసిడర్‌లకు వుండే కారు లోపల ఎయిర్‌కండిషన్ చేసి వుందేమో ఎంతో హాయిగా వుంది.

ఇద్దరం కలిసి చాలాదూరం వచ్చేశాం. 'లవర్స్‌లేన్' దగ్గర యిద్దరం కూర్చుని వుండగా ఆ చిన్నది నాకు చేరువ అవుతూ.

'నన్ను ఎన్నడూ ద్వేషించరు కాదూ' అని అడిగింది.

'నిన్నా?'

'మాట యివ్వండి'

'నిన్ను నేనూ ఎప్పుడూ ప్రేమిస్తాను'...

చిన్నది ఏం మాట్లాడలేదు.

నాకు ప్రేమను కానుకగా యిచ్చిన చిన్న దానిపేరు అడగవచ్చునా?

'మెహర్'

'ఎంతో అందమైన పేరు.'

'మాది కరాచి'

ఒక్కక్షణం నామనస్సు మూగపోయింది. మనస్సులో "మనలినమాట" — మెహర్ పాకిస్తానీ;

నా మనస్సులోని సంకోచం గ్రహించిందో ఏమో. నన్ను గట్టిగా కౌగలించుకుంది.

చిక్కటిపాలల్లో చిటికెడు వుప్పుపడ్డట్టు అనిపించింది.

'ఇంటికి వెళ్ళిపోదాం' అని అన్నాను.

మెహర్ ఒక్క క్షణం నావంక చూచి 'సరే' అని అన్నది. కారు సరాసరి ప్లాజా దగ్గరకు వచ్చి ఆగింది. కారు దిగి,

'ఖుదాహాఫిస్' అని అంది.

నేను 'అల్‌విదా!' అని అన్నాను.

మర్నాటినుంచి ఎదుటియింటి కిటకీలు మూసివుండేవి. నేను రామయ్య పాట పాడటం మానేశాను.

రాంమోహన్ 'ఏం మజానూ లైలా ఎలావుంది ?' అని ఒకరోజున అడిగాడు.

ఆ రోజు ఉదయమే మెహర్ వాళ్ళు యింకొక యింటికి మారారని తెలిసింది.

మనస్సులో ఏదో అర్థం కాని వెలితి కనిపించింది. సాయంకాలందాకా కాలుకాలిన పిల్లిలాగా కరోల్‌బాగ్ అంతా తిరిగాను. ఎగ్జిబిషన్‌కు వెళ్ళాలన్న మాటేకాని పని చెయ్య బుద్ధికాలేదు.

స్టాల్లో సుదర్శన్‌సింగ్ ఎవరో పంజాబీ అమ్మాయితో మాట్లాడుతున్నాడు. నన్నుచూసి చిరునవ్వు నవ్వాడు. ఆ నవ్వుకు అర్థం నాకు వెంటనే తెలిసింది. వాళ్ళ యిద్దరిని అక్కడే వదిలి 'చైనీస్ పెవిలియన్‌కు వెళ్ళాను'

నన్ను చూడగానే ఒక చైనీస్ కుర్రవాడు నవ్వి హిందీలో పలుకరించాడు.

'ఢిల్లీ యూనివర్సిటిలో తను చదువుతున్నానని, మా స్టాల్ చూశానని చాలా బాగుందని', నేను అడగకుండానే తనే చెప్పాడు.

నాపేరు 'శివచరణ్' అని నేను చెప్పాను.

నాపేరు 'సింగ్—పో' అని తనపేరు చెప్పాడు.

తను దగ్గరవుండి వాళ్ళ పెవిలియన్ అంతా చూపించాడు. చివరకు ఇద్దరం కలసి 'ఇండియా కాఫీ హవుస్' లో టిఫిన్ తిన్నాం.

ఆ రోజునుంచి అతను నాకు స్నేహితుడయ్యాడు. తరుచూ నా దగ్గరకు వస్తూ

# నిరంతరత్రయం

ఎగ్జిబిషన్ జనవరి రెండవ తారీకున సమాప్తి అయింది. ఆరోజు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభలో ఆ పారిశ్రామిక ప్రదర్శనానికి భరతవాక్యం పలికారు.

ఆ రోజు సాయంకాలం జరిగిన సభకు రేణుక వచ్చింది. మేము లోపలికి వస్తూ వుండగా మెహర్ కనిపించింది. నన్ను చూడగానే ఆ పిల్ల ముఖంలో వెయ్యి వెన్నెలలు వెల్లి విరిసాయి. నేనే ముందుగా 'హాల్లో!' అని పలకరించాను.

రేణుక ముఖంలో కొంచెంత బరువు తీరినట్టు కనిపించింది. మెహర్ నా ప్రక్కన వచ్చి కూర్చుంది. నేను ఏదో చెబుదామని అనుకున్నాను. కాని ఏం చెప్పలేక పోయాను.

'గుడ్ థింగ్స్ ఉయ్ ఆర్ సారీ! బాడ్ థింగ్స్ ఉయ్ ఆర్ గ్లాడ్! మస్ట్ కమ్ టు ఎండ్' అని రాధాకృష్ణన్ ఉపన్యాసం ప్రారంభమైయింది.

'మేము రేపు వెళ్ళిపోతున్నాం' అని మెహర్ అన్నది.

'ఎక్కడికి ?'

'టెహరాన్, నాన్నగారికి అక్కడికి బదిలీ అయింది'

నేనేం మాట్లాడలేదు.

'ఫిర్ కభి మిలేంగే?' అని రజియా అడిగింది.

'శాయద్' అని నేను అన్నాను.

ఉపన్యాసం అనంతరం పెద్ద పార్టీ జరిగింది.

పార్టీలో సింగ్‌పో కూడా కనిపించాడు. రజియా అతను చాలా కాలంనుంచి పరిచయం వున్నవాళ్ళల్లాగా మాట్లాడుకున్నారు.

'రజియా నా క్లాసుమేట్' అని తనకు పరిచయం చేశాడు.

'నేను రేపు మావూరు వెళ్ళిపోతున్నాను' అని నేను అన్నాను.

రేణుక ఉలిక్కి పడ్డది.

రజియా ఏం మాట్లాడలేదు.

అంతా కలిసి రజియా వాళ్లకారులో 'కనాట్ ప్లేస్' వచ్చాం. 'డిన్నర్ ఎట్ గేలార్డ్' అని సింగ్‌పో అన్నాడు.

ఆ రోజు రాత్రి పది గంటలూ అక్కడే గడిపాం. — సింగ్‌పో పీకింగ్, ఫార్మోసా, హాంగ్‌కాంగ్, బర్మా, లావో ప్రాంతాలనిగురించి అక్కడ తన అనుభవాలని గురించి చాలాసేపు చెప్పాడు. చెబుతూ చెబుతూ,

'చరణ్‌జీ మీరుకూడా ఒక్కసారి 'కింగ్‌పీ' రావాలి. ప్రజారాజ్య మంటే మీకు అర్థమవుతుంది.' అని అన్నాడు.

నేనేం మాట్లాడలేదు. మెహర్ నాచేతిని తన చేతిలోకి తీసుకుంది.

నేను క్రీగంట ఆ పిల్ల వంక చూశాను.

రేణుక మావంక చూసి తలవంచుకుంది.

పదిగంటలు కొడుతూవుండగా బయటకు వచ్చాం.

'మనం మళ్ళీ కలుద్దాం' అని సింగ్‌పో అన్నాడు.

'గుడ్‌బై!' అని నేను అన్నాను.

అతను ఎక్కిన కారు కనుమాటైంది.

రేణుక ఎక్కడో అనంతంలోకి చూస్తోంది.

'మరిచి పోతావా ?' అని మెహర్ అడిగింది.

'లేదు' అని అన్నాను,

'లేదు అని కాదు, గుర్తు పెట్టుకుంటానని అనకూడదా ?' అని మెహర్ అడిగింది.

'నా స్మృతికి నువ్వు ఎన్నడూ దూరం కావు.'

'థాంక్యూ.'

నేనూ రేణుకా మిగిలాం.

ఇంటికి వెడదామా అని అడిగాను.

'ఎక్కడైనా కూర్చొందాం' అని అన్నది.

నేను ఉలిక్కి పడ్డాను.

అది జనవరి మాసం. ఢిల్లీలో చలి విపరీతంగా వుంది. రాత్రి పది గంటల సమయం. దాదాపు వూరు అంతా నిర్మానుష్యంగా వుంది.

కాని రేణుక మాట కాదనలేక పోయాను.

ఇద్దరం కలిసి ఇండియా గేటు దగ్గరకు టాక్సీలో వెళ్లాం.

దూరంగా అక్కడక్కడ ఒకటి రెండు జంటలు నడుస్తున్నాయి. ఎటు చూచినా చలి—మంచు.

'నిజంగా రేపు వెళ్ళిపోతున్నారా?' అని రేణుక అడిగింది

'ఉద్యోగం చేసుకునేవాళ్లం. వెళ్ళక తప్పుతుందా!'

'మీరు వెళ్ళిపోతే నాన్నగారికి తోచదు'

నాకూ ఏం తోచదు

మమ్మల్ని అందరిని మరిచిపోతారా ?'

అప్పుడు నా అంత కృతఘ్నుడు యింకెవరూ వుండరు.

అంతేనా?

'అంతేకాదు రేణూ మీ అందరు నా ఎడల చూపిన ప్రేమ, అనురాగం నేను ఎప్పుడూ మరిచిపోను. మీ అందరి ఋణం ఎల్లా తీర్చుకోవాలో?

'ఋణమా? మేము మీకేం అప్పు యివ్వలేదే?'

ఆ మాట వినగానే ఎందుకనో కాని నా కంఠం గద్గదమైంది. కన్నీరు కంఠాన్ని అడ్డుకుంది.

'నన్ను క్షమించు రేణూ' అని అన్నాను.

రేణు ఏం మాట్లాడలేదు. నా చేతిని తన చేతులోకి తీసుకుంది. మనం మళ్ళీ కలుసుకుందాం. నేను ఢిల్లీ వచ్చినప్పుడు తప్పక నిన్ను చూడటానికి వస్తాను

'చూడటానికి వస్తారా? అంతేనా!'

'మీ యింటికే సరాసరి వస్తాను సరేనా.'

'థాంక్యూ!'

మర్నాడు ఢిల్లీ వదిలి వచ్చేశాను. ఎన్నో మధురస్మృతులు అనుభూతులు నింపుకుని యింటికి తిరిగి వచ్చాను.

1962 అక్టోబరులో నాకు తెలియని దస్తూరిలో ఉత్తరం వచ్చింది.

ప్రియమిత్రమా!

నేను మా దేశం తిరిగి వెళ్ళిపోతున్నాను. ఎంత సిగ్గుతో అవమానంతో తిరిగి వెడుతున్నానో చెప్పలేను. 'అయామ్ ఎషేమ్‌డ్ ఆఫ్ అవర్ కంట్రీ అండ్ ఇట్స్ ప్రెజరీ' నేను భారత దేశం తిరిగి ఎన్నటికి రాగలనో చెప్పలేను. కాని ఒక్కమాట నమ్మమని నా ప్రార్థన—మా దేశంలో అందరూ మావోలు కారు. మనం మళ్ళీ తప్పక కలుస్తాం. బుద్ధదేవుని దేశంలో ఎక్కడో అక్కడ మనం కలుద్దాం! గుడ్‌బై.

ఆ ఉత్తరాన్ని వెయ్యిముక్కలుగా చింపి వేద్దామన్నంత కోపం వచ్చింది. ఎందు కంటె అంతకు అరగంటక్రితమే ఢిల్లీ నుంచి నాకు టెలిగ్రాం వచ్చింది.

'ఐ హేట్‌యు! ఐ హేట్ ఎవ్వెరి వన్ ఆఫ్‌యూ' అని బిగ్గరగా ఆక్రోశించాను.

మూడు సంవత్సరాలు గడిచిపోయాయి. గడచిన బాధలు మరచిపోయానని అపోహ పడ్డాను.

పాకిస్థాన్ దండయాత్ర ప్రారంభమైంది. రాంమోహన్ ఎక్కడ వున్నాడో తెలియపరచమని రేణుకకి ఉత్తరం రాశాను.

'హిజ్ ఇన్‌డిఫ్రంట్ ఎలాంగ్ విత్‌మై హజ్‌బెండ్' అని సమాధానం వచ్చింది.

రోజూ వెయ్యిమంది దైవాలకి మొక్కుకునేవాడిని. కాని నా ప్రార్థన ఏదైవం విన లేదు.

రెండు అమావాస్యలు గడిచాయి. మెహర్ దగ్గరనుంచి రోమ్‌నుంచి వుత్తరం వచ్చింది.

'మనదేశాలకు పట్టిన శాపం ఏమిటి? ఎప్పుడు విముక్తి? ఎప్పుడు శాంతి? మన రెండుదేశాలు కలిసి ఒకే తల్లి పిల్లలుగా జీవించగల దినం ఏనాడైనా వస్తుందా?'

ఈ ద్వేషజ్వాలలు చల్లారే దెప్పుడు? మనం స్నేహంగా కలుసుకునే దెప్పుడు? ఏ యుగంలో? ఏ జన్మలో?'......

మొసలి కన్నీళ్ళు!!!

చూస్తూండగానే ఆ ఉత్తరం వెయ్యి ముక్కలుగా గాలిలో కలిసిపోయింది.

మనస్సు వేశిన బొమ్మని మనసే చెరిపి వేశింది.

అర్థంలేని అంతస్థులేని వాళ్ళతో చెలిమిచెయ్యడమే మనంచేశిన పొరబాటు... అందుకు ప్రతిఫలం అనుక్షణం అనుభవిస్తూనే వున్నాం...

పీడకలలు మరిచిపోదా మనుకున్నాను! కాని పూర్వజన్మ పాపంలాగా వెన్నంటి వస్తూనే వున్నాయి...

చీకటినుంచి వెలుగువచ్చింది ... మనస్సులో ఏదో ఆశకలిగింది.

'మెహర్' అని పిలిచాను.

ఉద్దవ్‌సింగ్ ముఖం కనిపించింది.

'ఇంకొక అరగంటలో మనం ఇండియాకు వెళ్ళిపోతున్నాం' అని అన్నాడు.

వాళ్ళేరి?

'వస్తారు...తొందరగానే వస్తారు.'

కొద్ది క్షణాలలో కారు వచ్చింది. కారులో ఇద్దరంకలిసి ఏయిరో డ్రోముకు వచ్చాం.

కారులోంచి దిగేముందు ఉద్దవ్ సింగ్‌తో 'ఒక్కమాట అడగనా?' అని ప్రశ్నించాను.

నువ్వేం అడుగుతావో నాకు తెలుసు. నువ్వు రాంసింగ్ అనే స్మగ్లర్‌వి ఈదేశం నుంచి చాలాసార్లు బంగారం, వెండి మన దేశానికి దొంగచాటుగా రవాణా చేశావు. నీకూ యిక్కడి ముఠాకు ఏదో చెడింది. ఈ సారి నువ్వు ఈ దేశం వచ్చినప్పుడు నిన్ను అంతం చెయ్యాలని వాళ్ళ ప్లాను

రాం సింగ్?

'అచ్చంగా నీలాంటి మనిషి. మీయిద్దరకి ఏమాత్రం తేడా లేదు, అందుకనే ఈ జాగ్రత్తలన్నీ తీసుకోవలసి వచ్చింది?'

'నేను శివచరణ్ అని నమ్మకం ఎల్లా?'

మాకు తెలుసు ఆధారాలు వున్నాయి, అవి ఏమిటని నన్ను అడగవద్దు. నువ్వు సురక్షితంగా యిండియా చేరటం మాకు కావాలి ... ప్రభుత్వానికి నీ అవసరం ఎంతైనావుంది. మీలాంటివాళ్ళ విషయంలో ఎంత జాగ్రత్తైనా అవసరం.

'థాంక్స్!'

ఇంటర్నేషనల్ లాంజ్‌లోకి వచ్చాం! అక్కడ మెహర్, సింగ్‌హ్ కనిపించారు. మెహర్ చేతిలో పెద్దపువ్వుల గుత్తివుంది..

నా దగ్గరకువచ్చి నా చేతికి యిచ్చింది. సింగ్‌హ్ నా దగ్గరకు వచ్చాడు.

'మీరు మమ్మల్ని ఆశీర్వదించాలి' అని అన్నాడు.

'దేనికి?' అన్నట్టు వాళ్ళవంక చూశాను.

'మేము యిద్దరం వివాహం చేసుకున్నాం?'

పాకిస్థాన్ పెళ్ళికూతురు! చైనా పెళ్ళికొడుకు!

ఆశీర్వదించు నామని చెయ్యి ఎత్తాను. కాని అంతలోనే మనస్సు భగభగమని మండింది.

స్థాణువులాగా నిలబడిపోయాను.

'అయామ్ సారీ!' అని అన్నాను.

వాళ్ళిద్దరూ ఒక్క క్షణం తెల్లబోయారు, అంతలోనే మెహర్ తెప్పరిల్లుకుని...

'ఇండియాలో మీ ఫ్రెండ్సు ఎల్లా వున్నారు?' అని అడిగింది. నా మనస్సు యిహ వుండబట్టలేక పోయింది

'ఫ్రెండ్స్? ఇంకెక్కడి ఫ్రెండ్స్.'

'ఏం?'

'ఓపిక వుంటే వెళ్ళి వెదకండి. తుపాకి గుళ్ళతో శరీరమంతా తూట్లుపడ్డ సుదర్శన్‌సింగ్ శవం నేఫా రంగంలో దొరుకుతుంది'


'అయ్యో! మరి రాంమోహన్!'

'లాహోరు రంగంలో పాటన్ టాంకు క్రింద నల్లిలాగా నలిగిపోయాడు.

వాళ్ళిద్దరూ ఏం మాట్లాడలేదు. మెహర్ తలవంచుకుంది. సింగ్‌హ్ ఆవంతంటోకి చూస్తున్నాడు.

'యువర్ అటెన్షన్ ప్లీజ్ యువర్ అటెన్షన్ బిఓఏసి ఎనౌన్సెస్ ఇట్స్ ఫ్లైట్‌టు కల్‌కటా 471'

సింగ్‌హ్ నా చేతిని తనచేతిలోకి తీసుకున్నాడు 'ఫర్‌గివజ్! వు యూర్ ది డామ్డ్!' అని అన్నాడు.




"అల్‌విదా!" అని మెహర్ అన్నది.
'ఖుదా హాఫీజ్' అని అన్నాను.
విమానంలో పైలట్‌దగ్గర మొట్ట మొదటి సీటులో కూర్చున్నాను—

ఉద్ధవ్‌సింగ్ ముఖంలో విషాదం కనిపించింది. నాకు షేక్‌హాండు యిస్తూ,

"ఆడియోస్ ఏమిగో!!" అని అన్నాడు
నేను గుడ్ బై మై ఫ్రెండ్స్! అని అన్నాను.
విమానంభారతదేశం దిక్కుగాకదిలింది. ●

# అరబ్బు గెరిల్లాలని అరికట్టే ఇస్రాయిలీ అమ్మమ్మ



తన కుమార్తె పిల్లలని తోపుడుబండిలో తిప్పుతున్న శ్రీమతి గోల్డామెయిర్

అరబ్బు-ఇస్రాయిల్ యుద్ధం గురించి ప్రస్తావిస్తూ శ్రీమతి గాంధీ, భారత దేశం ఈ పోట్లాటని అంతంచెయ్యాలనీ అంతర్జాతీయ వేదికలలో ఈ సమస్యని శాంతియుతమయిన పరిష్కారం తీసుకు రావాలనీ ప్రయత్నిస్తోందన్నారు. ఇస్రాయిల్ ఉనికిని భారత దేశం గుర్తిస్తున్నదనీ, ఇస్రాయిల్ ఒక దేశంగా ఉండే హక్కుని భారత దేశం గుర్తిస్తున్నదనీ ఆమె అన్నారు. (25-10-69 బొంబాయిలో ప్రధాన మంత్రి ఉపన్యాసం వార్త, పి. టి, ఐ, యు ఎన్. ఐ)

కొంతకాలం క్రితం అరబ్బు గెరిల్లా కూటమి 'అల్‌ఫతా'కి చెందిన కొందరి బొమ్మలు భారత వార్తా పత్రికలలో పడ్డాయి. 'అల్‌ఫతా' ఇస్రాయిల్ చేస్తున్న చెడ్డపనులని ధైర్యంగా ఎదుర్కొంటున్న ఉద్యమమనుకుంటారు చాలామంది. 'అల్‌ఫతా' చేసే ప్రచారంకొంతఆవిధంగాఉంటుంది

అయితే 'ఆల్‌ఫతా' లక్ష్యాలు వేరు; ఈ విషయం వారి చేతలవల్లా, అరబ్బుదేశాలలో అదిచేసే ప్రచారం వల్లా గ్రహించవచ్చు. 'ఇస్రాయల్' అనబడే దేశం ఒక కోట వంటిదనీ, సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా దానిని ఒక దీర్ఘమయిన, రక్తసిక్తమయిన యుద్ధంతో నాశనం చేస్తేగాని తమ ఉద్యమం లేక యుద్ధంలోని వర్తమానఘట్టం నెగ్గలేదని 'అల్‌ఫతా' అధిపతి యాస్సర్ అరాఫత్ ఒక సవుదీ అరేబియా పత్రికా విలేఖరితో అన్నాడుట.

ఒక అల్‌ఫతా సాధించిన 'విజయాలు' అధికంగా అసహాయులయిన గ్రామ ప్రజలమీద, సేనలతో సంబంధంలేని నగరపౌరులమీద, విదేశాలలో విమానాశ్రయాల సిబ్బందిమీద అధికంగా ఉంటాయి. ఈ 'విజయాలవల్ల' బాధపడేది యూదులు మాత్రమే కాదు. అరబ్బులు కూడా. అరబ్బులు ఎందుకంటే, వారు ఇస్రాయిలీ అధికారులతో సహకరిస్తారేమోనని, అసలు అరబ్బుప్రాంతాలలో కల్లోల పరిస్థితి ఏర్పడటానికని.

ఈ 'అల్‌ఫతా' ఉద్యమానికి శ్రీ నాసర్ మద్దతు ఉన్నట్లు కనిపిస్తుంది. అఖిల అరబ్బుజాతి మహానాయకుడనని చెప్పుకుంటున్న నాసర్ 'అల్‌ఫతా' నాయకుడితో తీసుకున్న ఫొటోలు పత్రికలలో పడ్డాయి.

ఈ మహానాయకుడి వెనుక కొందరు కోట్లమంది అరబ్బులు ఉన్నారు—కనీసం అరబ్బుదేశాల జనాభాలు అలా ఉన్నాయి. వారి సేనలు, ఆయుధ సామగ్రీ కూడా పెద్దవే...

దీనినంతనీ సునాయాసంగా ఎదుర్కొంటున్న చిన్నదేశం ఇస్రాయల్ జనాభా ముప్పయి లక్షలుకూడా లేదు! ఈ దేశం ఆయుధబలంకూడా తక్కువే. ఇక, ఇస్రాయల్ నాయకత్వం వహిస్తున్న వ్యక్తి మహానాయకులమనుకునే వారివలే యోధుడనీ, వీరుడనీ అని చెప్పుకునే వ్యక్తి కాదు.

ఇస్రాయల్‌దేశం ప్రధాన మంత్రి ఒక మధ్యవయస్సు వనిత. తన కుమార్తె పిల్లలని తోపుడు బండిలో తిప్పే అమ్మమ్మ! తరుచు తన వంట స్వయంగా చేసుకునే మహిళ. ఇంటికి ఎవరయినా అతిథులు వస్తే స్వయంగా కాఫీచేసి ఇచ్చే వ్యక్తి. ఎల్లప్పుడూ శాంతికోసం ఎదురుచూసే స్త్రీ. ●